Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699


# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU


ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు


rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 133 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 30 - 11 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 10 కీలక బిల్లులు...డిసెంబర్ 1 నుంచి ప్రారంభం



**న్యూఢిల్లీ:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి.

**బిల్లులు ఇవే..**

పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)-2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బి ట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025 ఉండనున్నాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం-1992, డిపాజిటరీస్ చట్టం-1996, సెక్యూరిటీస్ కాంట్రా క్ట్స్ (నియంత్రణ) చట్టం-1956లను విలీనం చేసేందుకు 'సెక్యూ రిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపు కోసం అవసరమైన భూసే కరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది. చేయని తప్పులకు కంపెనీ డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నందున అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్, కాన్సిలేయేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టనుంది. దీనిపై సూచనల కోసం కమిటీకి సిఫారసు చేసే అవకాశం ఉంది. కాగా, ది హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుతో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకురానుంది. కాగా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని అనుకున్నప్పటికీ అలాంటి ఆలోచన ఏదీ లేదని ఇటీవల కేంద్రం ప్రకటించింది. కాగా, ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలు కసరత్తు చేస్తున్నాయి. ప్రధానంగా ఎస్ఐఆర్ ఓటర్ల సవరణ జాబితా, అదానీ అంశం, ఢిల్లీ పొల్యూషన్ వంటి అంశాలను లేవనెత్తే అవకాశాలున్నాయి.

## రైతన్నల్లారా..సమస్యలన్నీ పరిష్కరిస్తాం : సీఎం చంద్రబాబునాయుడు



**విజయవాడ, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని.. ఇందుకు అనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. శనివారం నాడు మీడియాతో సీఎం ఇష్టాగోష్టి నిర్వహించారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రాజధాని రైతులంతా ఇక ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించామని.. కేంద్రంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారని తెలిపారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు అడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూత్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవ న్నారు. సీఆర్డీఏ అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. త్వరలోనే ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తామని ప్రకటించారు. రైతు సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ వచ్చిందని.. అయితే తనతో సమావేశం తర్వాత అన్నింటిపైనా స్పష్టత వచ్చిందని వెల్లడించారు. రైతులు కూడా ఆనందంగా ఉన్నారన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించినట్లు చెప్పారు. మునిస్పాలిటీగా అమరావతి మిగిలిపోకుండా మహానగరంగా అభివృద్ధి చెందితే ఎలాంటి ఫలితాలు ఉంటాయో రైతులు అర్థం చేసుకున్నారన్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోందన్నారు. రాజధాని అభివృద్ధి ఇక అన్ స్టాపబుల్ అని స్పష్టం చేశారు. రాజధాని చుట్టుపక్కల ప్రాంతాల్లో లేఅవుట్లకు అనుమతుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాగా.. టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న సీఎం.. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అలాగే కొందరికి అక్కడికక్కడే పరిష్కారాలు చూపారు. సీఎంకు వినతులు ఇచ్చేందుకు భారీగా ప్రజలు తరలి వచ్చారు. దీంతో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యాలయ సిబ్బంది సీటింగ్ ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబు ఎంతో ఓపిగ్గా ఒక్కొక్కరి వద్దకు వెళ్లి సమస్య తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు.

## సైన్స్ ఫేర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిర్మలా విద్యార్థుల ప్రతిభ

**విజయవాడ, (రాజధాని వార్తలు):** విజయవాడలోని నిర్మల హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫేర్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి పటమట సీఐ పావన కిషోర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా రెవరెండ్ సిస్టర్ బ్లాంచ్ డి'మెల్లో పాల్గొనగా, ప్రిన్సిపాల్ సిస్టర్ గిబి ఆంటోని విద్యార్థుల సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనా శక్తిని అభినందించారు. సైన్స్, గణితం, సోషల్ స్టడీస్, కంప్యూటర్, ఆర్ట్, క్రాఫ్ట్ విభాగాల ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని, ప్రతి విభాగం నుంచి విద్యార్థులు అనేక వర్కింగ్ మోడల్స్‌ను సిద్ధం చేశారు. ఆర్ట్ గ్యాలరీలో విద్యార్థుల కళాత్మక ప్రతిభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఫేర్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు కరస్పాండెంట్ సిస్టర్ రోబిల్ మాథ్యూ



అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దయెత్తున కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఉర్దూ అకాడమీకి పునర్వైభవం తెస్తాం

### - భాషాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా : ఉర్దూ అకాడమీ చైర్మన్ మొహమ్మద్ ఫరూక్ షుబ్లి

**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఉర్దూ అకాడమీలో ఉద్యోగం చేసి జీతాలు తీసుకునే వారికి ప్రాధాన్యం ఇస్తామని, పని చేయకుండా కేవలం గౌరవ వేతనాలు, పెన్షన్ మాదిరిగా జీతాలు పొందే వారిని ఉపేక్షించబోమని ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ చైర్మన్ మొహమ్మద్ ఫరూక్ షుబ్లి స్పష్టం చేశారు. విజయవాడలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన బాధ్యతాయుతమైన చైర్మన్ పదవికి పూర్తి న్యాయం చేస్తానన్నారు. గతంలో ఏడాదిపాటు జీతాలు పెండింగ్‌లో ఉండేవని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో సకాలంలో ఉద్యోగులందరికీ జీతాలు అందుతున్నాయని, కాబట్టి ఉద్యోగులు తీసుకునే జీతానికి తగ్గట్టుగా పనిచేయాల్సిందేనని స్పష్టం చేశారు. తన హయాంలో ఉద్యోగులను పరిగెత్తిస్తానని, తను పని చేసిన కాలం అకాడమీ చరిత్రలో స్వర్ణ యుగంలా ఉండబోతుందని పేర్కొన్నారు. గతంలో ఎవరూ అడగలేదు కాబట్టి, పని చేయలేదని చెబితే ఊరుకునేది లేదని, ఏ విభాగంలో లేని విధంగా 159 మంది ఉద్యోగులు ఉర్దూ అకాడమీలో ఉన్నారని, వీరందరినీ సద్వినియోగం చేసుకునేలా శ్రమిస్తానని పేర్కొన్నారు. పని చేసిన వారికి గుర్తింపు కూడా అదే విధంగా లభిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రభత్వం జారీ చేసిన జీవో ప్రకారం ఉర్దూ రెండో అధికార భాషగా ఉన్నందున ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసే బోర్డుల్లో ఉర్దూ వినియోగం ఉండేలా చూస్తామన్నారు. ఆయా నగరాల్లో తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో కనిపించే 'ఐ లవ్ ఆంధ్రప్రదేశ్' వంటి బోర్డులను ఉర్దూ పదాల్లో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరాన్ని బట్టి ఉర్దూ అనువాదకులను అందుబాటులో ఉంచుతామని షుబ్లి పేర్కొన్నారు. మదరసా మోడరనైజేషన్ కింద ఉర్దూ భాష అభివృద్ధికి అకాడమీ కృషి చేస్తుందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కింద ఉర్దూలో డీటీపీ నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తామని షుబ్లి వివరించారు.



## ఆ జిల్లాలను అలర్ట్ చేయండి

### - దిత్వా తుఫానుపై అధికారులతో హోంమంత్రి



**అమరావతి, (రాజధాని వార్తలు):** నైరుతి బంగాళాఖాతంలో దిత్వా తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం సమీక్ష నిర్వహించారు. తుఫాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలన్నారు. రేపు, ఎల్లుండి ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉందని హోంమంత్రికి అధికారులు వివరించారు. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లతో అనిత ఫోన్లో మాట్లాడారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలని ఆదేశించారు. విపత్తుల సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రందించాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. విరిగిన చెట్లు తొలగించడం, విద్యుత్తు అంతరాయం జరిగితే పునరుద్ధరణ పనులు వెంటనే జరిగేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని హోంమంత్రి సూచనలు చేశారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బలమైన ఈదురు గాలులు వీచేప్పుడు చెట్లు, హోర్డింగ్స్ వద్ద ఉండవద్దని ప్రజలు హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు.

## సిఎస్ విజయానంద్ పదవీ కాలం మరో 3 నెలలు పొడిగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం

**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు అనగా 2026 ఫిబ్రవరి 28 వరకూ పొడిగించేందుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది.వాస్తవానికి ఈనెల 30న సిఎస్ విజయానంద్ పదవీ విరమణ చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయన పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు అనగా డిశంబరు 1 నుండి 2026 ఫిబ్రవరి 28వ తేదీ వరకు పోడిగిస్తూ కేంద్ర డిపార్టుమెంట్ ఆఫ్ పెర్సనల్ అండ్ ట్రైనింగ్ (డిఓపిటి) ఈమేరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసింది.




# కీర్తిశేషులు మావుడి అరుణమ్మకు ఘన నివాళులు అర్పించిన మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర, మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ఆర్ పి భంజ్ దేవ్




**మక్కువ, (రాజధాని వార్తలు):** కీర్తిశేషులు మావుడి అరుణమ్మ దశదిన కర్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన మావుడి సోద రులు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర, తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే ఆర్ పి బంజుదేవ్, దండి శ్రీనివాసరావు వైఎస్ఆర్సిపి, ఇంటి గోపాలరావు బొబ్బిలి మరియు మక్కువ మండలానికి చెందిన వైయస్సార్సిపి ఎంపీటీసీలు అలాగే వైఎస్ఆర్సిపి సర్పంచులు మండల ప్రజలు, అధికారులు హాజరై అరుణమ్మకి ఘన నివాళులు అర్పించారు.

# గురజాడ కవితా పురస్కారానికి ఎంపికైన “శ్యామల”



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ఈనెల 30వ తేదీన గురజాడ అప్పారావు వర్ధంతి సందర్బంగా విజయనగరం సాహితీ చైతన్య సమాఖ్య గురజాడ ఉత్తమ కవితా పురస్కారానికి స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఆంగ్ల భాష ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న ప్రముఖ కవయిత్రి చెళ్ళపిళ్ళ శ్యామల ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ఆమె శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీన విజయనగరంలో జరుగనున్న ప్రత్యేక కార్య క్రమంలో ఈ పురస్కారాన్ని శ్యామల అందుకోనున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రమేష్ కుమార్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. శ్యామల రాసిన అనేక కవితలకు బహుమతులు రావడం, ఆమె పలకరింపులు, మినికవితా సంపుటి గతంలో విశేష ఆదరణ లభించింది.

# కూటమి అభ్యర్థిగా హరిచంద్ర నాయక్ ఎంపిక



**భద్రాచలం, (రాజధాని వార్తలు):** రాబోయే డిసెంబర్ 11న జరగనున్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీ ఎన్నికల్లో భద్రాచలం పంచాయతీ కూటమి అభ్యర్థిగా హరిచంద్ర నాయక్‌ని బీజేపీ ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని టీడీపీ, జనసేన పార్టీలు కూడా సమర్థించడంతో మూడు పార్టీల సంయుక్త అభ్యర్థిగా ఆయనను ఎంపిక చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మూడు పార్టీల నాయకులు హరిచంద్ర నాయక్‌ని అభినందించారు. అలాగే రేపు ఉదయం 10.30 గంటలకు ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమై, జూనియర్ కాలేజ్, అంబేద్కర్ సెంటర్ మీదుగా ఎండీఓ కార్యాలయం వరకు నామినేషన్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నుండి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కుంజా ధర్మారావు, పసుమర్తి సతీష్, ముత్యాల శ్రీనివాస్, టీడీపీ నుండి కొడాలి శ్రీనివాసరావు, కుంచాల రాజారామ్, కోనేరు రాము, చిట్టిబాబు, కంభంపాటి సురేష్, జనసేన పార్టీ నుండి బండి రాంప్రసాద్ తదితరులు పాల్గొని అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆరు మద్యం సీసాలతో ఒకని అరెస్టు

## - సి.ఐ జె.జనార్ధన్ రావు, ఎస్ ఐ పి.నరేంద్ర కుమార్



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** స్థానిక ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలో గల మండలంలోని పలు గ్రామాల్లో ఎక్సైజ్ సి.ఐ జె. జనార్ధన్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో సాలిపేట గ్రామంలో 6 మద్యం సీసాలతో జి.రవి కుమార్ అనే వ్యక్తి పట్టుబడినట్లు సి.ఐ జనార్ధన్ రావు విలేకరులకు శుక్రవారం తెలిపారు. ఈ మేరకు రవికుమార్ పై కేసు నమోదు చేసామన్నారు. ఈ దాడుల్లో ఎస్.ఐ పి.నరేంద్ర కుమార్, హెచ్.సి.లు ఎం.డి.జె. భాషా, పి.బి.ఎస్.వి.ఆర్. రాజు, కానిస్టేబుల్ ఎ. అప్పారావులు పాల్గొన్నారు.

# “డ్రగ్స్” రహిత సమాజం కోసం పోరాడుదాం

## - విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసి భావి భారతాన్ని నిర్మిద్దాం






**గజపతినగరం, (రాజధాని వార్తలు):** డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి పారద్రోలి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, సబ్ ఇన్స్పెక్టర్లు కే.కిరణ్ కుమార్ నాయుడు, యు.మహేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు నిర్వహిస్తున్న “అభ్యుదయం సైకిల్ యాత్ర” శుక్రవారం గజపతినగరం చేరుకుంది. ఈ సందర్భంగా సైకిల్ యాత్ర చేస్తున్న పోలీస్ సిబ్బందికి గజపతినగరంలో కే.కిరణ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు, విద్యార్థులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక చంపావతి పాత బ్రిడ్జి నుంచి వందలాది మందితో భారీ ర్యాలీగా జాతీయ రహదారి, నాలుగు రోడ్ల జంక్షన్, ఆర్.టి.సి కాంప్లెక్స్ మీదగా విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు వెళ్లారు. అక్కడినుంచి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మానవహారం చేపట్టారు. ర్యాలీ ఆద్యంతము డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో గజపతినగరం హోరెత్తింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, ఎస్సైలు కే.కిరణ్ కుమార్ నాయుడు, యు. మహేష్, ఎక్సైజ్ ఎస్సై నరేంద్ర కుమార్, తాసిల్దార్ బి.రత్నకుమార్, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జగదీష్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మంత్రి “కొండపల్లి శ్రీనివాస్” ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## - నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం నాలుగు గంటలకు గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్న మంత్రి “కొండపల్లి”



**గజపతినగరం/ విజయనగరం, (రాజధాని వార్తలు):** నియోజకవర్గ కేంద్రమైన గజపతినగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి వర్యులు కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో ప్రజలు తమ పిర్యాదులను తెలియజేయవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 29వ తేదీ (శనివారం) సాయంత్రం నాలుగు గంటలకు గజపతినగరంలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయాలంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అందుబాటులో ఉండి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలియజేశారు. జిల్లాలోని, నియోజకవర్గంలోని తెలుగు దేశం పార్టీ శ్రేణులు, ప్రజలు ఈ ప్రజా పిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని విజయనగరం మంత్రి కార్యాలయం నుండి వెలువడిన ప్రకటనలో కోరారు.

# పెన్షన్ల రీ అసెస్‌మెంట్ త్వరగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి




**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఎన్‌టిఆర్ భరోసా వికలాంగ పింఛన్ల రీ ఎసెస్‌మెంట్‌ను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రీ ఎసెస్మెంట్‌లో జాప్యం జరుగుతుండటం పట్ల ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సదరం రీ ఎసెస్‌మెంట్ కార్యక్రమంపై తమ ఛాంబర్లో సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 2068 మందికి రీ ఎసెస్మెంట్ పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఇఎన్‌టి విభాగానికి సంబంధించి 2610 మందికి రీ వెరిఫికేషన్ జరిగినప్పటికీ, వినికిడికి సంబంధించి బేరా టెస్టింగ్ నిర్వహించాల్సి ఉందన్నారు. వచ్చేనెల 22 లోగా వీరికి పరీక్షలు పూర్తిచేసి, అర్హుల తుది జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. దీనికోసం ఐదు రోజుల్లో సమగ్ర ప్రణాళికను తయారు చేయాలని, అదనపు సిబ్బందిని వినియోగించి పని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అధికారులు పరస్పరం సమన్వయంతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్ పాణి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ జీవనరాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మశ్రీ రాణి, డిఎల్‌డిఓ రోజారాణి, జిజిహెచ్ ఇన్‌ఛార్జి సూపరింటిండెంట్ డాక్టర్ శ్రీధర్, ఈఎన్‌టి విభాగాధిపతి డాక్టర్ దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పెద్ద నేరం - స్కానింగ్‌పై థర్డ్ పార్టీ వేద్దాం

## - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** లింగ నిర్ధారణ ఒక పెద్ద నేరమని, గర్భ నిర్ధారణ స్కానింగ్‌లపై థర్డ్ పార్టీని ఏర్పాటు చేయాలన్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పి.సి.పీ.ఎన్.డి.టి చట్టం అమలుపై జిల్లాకలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లింగ నిర్ధారణ వివరాలు బయటకు వెళ్లకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే విషయంపై సంబంధిత అధికారులను ఆరా తీశారు. స్కానింగ్ కేంద్రాల పర్యవేక్షణను మరింత బలోపేతం చేసేందుకు థర్డ్ పార్టీ మానిటరింగ్ కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. పుట్టిన శిశువుల నిష్పత్తిలను ప్రతి సంస్థ సక్రమంగా నమోదు చేయాలని, కార్యాలయం ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. గర్భధారణ నుండి ప్రసవం వరకు ఫాలోఅప్ వ్యవస్థను సమర్ధవంతంగా అమలు చేయాలని సూచించారు. సేఫ్ డెలివరీ క్యాలెండర్ ప్రకారం ప్రసవాలు జరిగేలా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అవసరం లేని సందర్భాల్లో కేసులను రిఫర్ చేస్తే సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు. డెలివరీ ఫెసిలిటీ కలిగిన పీహెచ్సీలు, సీహెచ్సీల జాబితాను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో కొత్త స్కానింగ్ సెంటర్ల స్థాపనకు వచ్చిన ఐదు దరఖాస్తులు, రెన్యువల్ కోసం వచ్చిన ఒక దరఖాస్తు, స్కానింగ్ మిషన్ల తొలగింపుకు మూడు దరఖాస్తులు, స్కాన్ సెంటర్ తొలగింపుకు రెండు దరఖాస్తులను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. జీవనరాణి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.రాణి, డీసీహెచ్ఎస్ డాక్టర్ పద్మశ్రీ రాణి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సూర్యనారాయణ, నేచర్ ఎన్జీవో ప్రతినిధి సిహెచ్. చంద్రశేఖర్, ఆర్డీవో ప్రతినిధి శ్రీనివాస్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన స్వపరిపాలన కోసమే స్థానిక సంస్థల్లో కూటమి ఏర్పాటు

**- అభివృద్ధి పేరుతో అధికారులు చేసిన అవినీతిని బయటపెడతాం - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ - బిఆర్ఎస్ హయంలోనే భద్రాచలం సమగ్ర అభివృద్ధి - కూటమికి అవకాశం ఇస్తే అభివృద్ధికి నిజమైన నిర్వచనం చూపిస్తాం - మానే రామకృష్ణ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి - ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న అభ్యర్థులను పోటీలో నిలబెడుతున్నాం - జిడిపి పార్టీ కన్వీనర్ గుండి శరత్ బాబు - నిస్వార్థ అభ్యర్థులను గెలిపించి నిజాయితీ పాలనకు స్వాగతం పలకండి - ఎం. బి నర్సారెడ్డి సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**

**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం గ్రామపంచాయతీకి పాలకవర్గం లేక అధికారుల హయాములో అవినీతి రాజ్యమేలుతుందని సుపరిపాలన స్వపరిపాలన అందించేందుకే సిపిఐ ఎం బిఆర్ఎస్ గద్వాన దండ కారుణ్య పార్టీ కూటమిగా ఏర్పడి స్థానిక సంస్థల బరిలో దిగుతున్నామని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని చంద్రావు భవనంలో సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి బిఆర్ఎస్ కన్వీనర్ ఆకోజి సునీల్ కుమార్ ల అధ్యక్షతన జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 నుండి నేటి వరకు గ్రామపంచాయతీలో పాలకవర్గం లేకపోవడం వల్ల అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పేదలు నివాసం ఉండే కాలనీలను గాలికి వదిలేసి సంపన్నుల ప్రాంతాల్లోనే అభివృద్ధి చేశారని ఆ అభివృద్ధిలో కూడా అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు. పట్టణంలో అనేక కాలనీలలో సైడ్ డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లమీదకి చేరి దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని ప్రజలు రోగాల బారిన పడుతున్న అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిజాయితీ నిస్వార్థ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత భద్రాచలం ప్రజలపై ఉందని ఏజే రమేష్ స్పష్టం చేశారు. ఆదర్శవంతమైన పాలన అందించేందుకు




కూటమి సమర్థవంతమైన అభ్యర్థులను నిలబెడుతుందని ఈనెల 11వ తారీఖున జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామ స్వరాజానికి నాంది పలకాలని ఏజ రమేష్ పిలుపునిచ్చారు.

**కూటమికి అవకాశం ఇస్తే నిజమైన అభివృద్ధికి నిర్వచనం చూపిస్తాం : సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ**

భద్రాచలం పట్టణ అభివృద్ధి కేవలం బి ఆర్ ఎస్ పార్టీ హయంలో జరిగిందేనని రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో భద్రాచలానికి ఒరిగింది ఏమీ లేదని బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ విమర్శించారు. పట్టణ వ్యాప్తంగా ప్రతి ఇంటికి మంచినీటి పంపులను అందించిన ఘనత బి.ఆర్ పార్టీకే దక్కుతుందని రామకృష్ణ అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇసుక లారీల బీభత్సంతో పట్టణంలోని ప్రధాన రహదారి ధ్వంసం అయిపోయిందని ఆయన ఆరోపించారు. అవినీతి కాంగ్రెస్కి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బుద్ధి చెప్పి సిపిఐఎం బిఆర్ఎస్ జిడిపి పార్టీల అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. భద్రాచలం పట్టణ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నదని సిపిఐ ఎం సహకారంతో సర్పంచ్ ఎన్నికలలో గెలిచి నిస్వార్థ నిజాయితీ పరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు.

**ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న అభ్యర్థులను నిలబెడుతున్నాం : గద్వాన దండకారణ్య పార్టీ కన్వీనర్ శరత్ బాబు**

భద్రాచలం పట్టణ సమస్యలపై పూర్తి అవగాహన ఉండి నిజాయితీగా అభివృద్ధి చేసే అభ్యర్థులను కూటమి తరపున నిలబెడుతున్నామని గద్వాన దండకారణ్య పార్టీ కన్వీనర్ గుండి శరత్ బాబు స్పష్టం చేశారు. సిపిఎం బిఆర్ఎస్ జిడిపి పార్టీల కూటమి అభ్యర్థులను గెలిపించి అవినీతి కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పాలని కోరారు. మూడు పార్టీలతో పాటు కలిసి వచ్చే సామాజిక ఆదివాసి సంఘాలను కలుపుకొని ఈ ఎన్నికల బరిలో దిగుతున్నామని కూటమి సర్పంచ్ అభ్యర్థి అయిన రామకృష్ణని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి గ్రామ స్వరాజానికి నాంది పలకాలని గుండు శరత్ బాబు పిలుపునిచ్చారు.

**నిజాయితీ పాలనకు స్వాగతం పలకండి.....**

**ఎం బి నర్సారెడ్డి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**

సిపిఐఎం బిఆర్ఎస్ జిడిపి కూటమి నిస్వార్థ నిజాయితీపరులను స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థిగా నిలబెడుతుందని ఏమాత్రం అవినీతి చరిత్ర లేని నిస్వార్థ అభ్యర్థులను గెలిపించి నిజాయితీ పాలనకు భద్రాచలం పట్టణ ప్రజలు స్వాగతం పలకాలని ఎం బి నర్సారెడ్డి పట్టణ ప్రజలను కోరారు. పాలకులు స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని పంచాయతీలకు ఉండాల్సిన హక్కులను సైతం ఎమ్మెల్యేలు ఎంపీలు కాజేస్తున్నారని నర్సారెడ్డి ఆరోపించారు. అభివృద్ధి అంటే కేవలం సంపన్నులు ఉన్నచోటే కాదని పేదలు దళితులు బడుగు బలహీన వర్గాల నివాస ప్రాంతాలలో కూడా అభివృద్ధి చేస్తేనే సమగ్ర అభివృద్ధి అవుతుందని భద్రాచల పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రమోద్ కుమార్ రామకృష్ణ జిడిపి పార్టీ నాయకులు గుండి ప్రదీప్ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి టిఆర్ఎస్ మహిళా నాయకులు పూజల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయాధికారి

**మక్కువ, (రాజధాని వార్తలు):** రైతన్న మీకోసం కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా వ్యవసాయ అధికారిని అన్నపూర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీ కోసం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో రానున్న ఐదు సంవత్సరాల లో రైతును రాజుగా నిలబెట్టేందుకు ఐదు ప్రధాన అంశాలతో కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు గ్రామంలో ప్రతి ఒక్క ఎకరాకు నీరు అందించే విధంగా కృషి జరుగుతుంది అలాగే నీటి వినియోగపు సామర్థ్యాన్ని పెంచేందుకు బిందు సేద్యం ద్వారా పంటలను డిమాండ్‌కు అనుగుణంగా పండించే రీతిలో రైతులకు సూచనలు సలహాలు యాంత్రీకరణ టెక్నాలజీ ఆధునికరణతో అనుసంధానం చేస్తూ రైతు ఉత్పత్తులను ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా రైతులకు మేలు జరిగేలాగా అవగాహన కల్పిస్తూ అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ మరియు పంటల బీమా వంటి పథకాలపై రైతులకు అవగాహన కల్పించి. రైతులను అభివృద్ధి పరంగా దూసుకుపోయేందుకు




కోసమే ఈ కార్యక్రమం అని తెలియజేశారు. మరియు ముఖ్యంగా తుఫాను హెచ్చరికల నేపద్యంలో రైతులు కోసిన వరి ధాన్యాలను జాగ్రత్తగా ఆరబెట్టి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వాటిని నిలువ చేసుకునేందుకు. తగిన సూచనలు సలహాలు తెలుపటం జరిగింది. ఈ కార్యక్రమంలో మక్కువ మండల వ్యవసాయ అధికారిని చింతల భారతి మరియు వారి సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది.

# మదర్సన్ ఆటోమోటివ్ టెక్నాలజీ & ఇంజనీరింగ్ వారిచే క్యాంపస్ డ్రైవ్







**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాల, గాజుల రేగలో తేదీ 28/11/2025 న మదర్సన్ ఆటోమోటివ్ టెక్నాలజీ & ఇంజనీరింగ్ వారిచే రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించబడినది. ఈ కంపెనీ కార్ ఇంటీరియర్ పార్ట్స్ డిజైన్ మరియు మాన్యుఫ్యాక్చరింగ్ చేస్తారు. ఈ కంపెనీకి మెకానికల్, ఇ. ఇ. ఇ మరియు ఇ. సి. ఇ విభాగలనుంచి 32 విద్యార్థులని ఎంపిక చేసుకున్నారు. వీరికి 2.8 ఎల్. పి.ఏతో ఆఫర్ లెటర్స్ అందజేశారు. సీతం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ ఇ కంపెనీ పలు దేశాలలో విస్తరించి ఉంది అని ఇ కంపెనీలో విద్యార్థులకి మంచి భవిష్యత్తు ఉందని, దీనిని విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని అయన సూచించారు. సీతం ఇంజనీరింగ్ కళాశాల డాక్టర్ డి వి రామ మూర్తి మాట్లాడుతూ మంచి కంపెనీలని క్యాంపస్‌కు తీసుకొని వస్తామని ఆయన తెలియజేసారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం : బీఎస్పీ



**అమలాపురం, (రాజధాని వార్తలు):** బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం నిరంతరం శ్రమించి బహుజన రాజ్యం కోసం కృషిచేసిన మహనీయుడు మహాత్ముడు మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా అమలాపురం టౌన్‌లోని గోకలే సెంటర్లో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన వర్ధంతి కార్యక్రమాన్ని బహుజన సమాజ్ పార్టీ బిఎస్‌పి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలువురు ఈ కార్యక్ర మంలో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, భారతదేశవ్యాప్తంగా 52 శాతం జనాభా కలిగినటువంటి బీసీ కులాలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని అలాగే బీసీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని పలువురు ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ కుసుమ వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు జిత్తుగా సత్యనారాయణ కార్యదర్శి కోణాల ప్రకాష్ అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పొలమూరి మోహన్ బాబు, వాకపల్లి హరీష్ కుమార్ జేడీఎస్ రాజు గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు తాడి రాంబాబు మాల మహానాడు గెద్దాడ బుద్రాజ్, సాపే రమేష్ మెండి డేవిడ్ అంబేద్కర్ బూసి రాంబాబు కోడూరి సురేష్ కడలి వెంకటసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సగటు వేతనం పెంచాలి

**- జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి ఆదేశం - ఉపాధి హామీ పథకంపై సమీక్ష**



**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న వేతన దారులకు సగటు వేతనం పెరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. పథకం అమలుపై శుక్రవారం ఉదయం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో సరాసరి వేతనం తక్కువగా నమోదు చేసిన మెంటాడ, వేపాడ, మెరకముడిదాం, తెర్లాం మండలాల ఏపీడీలు, ఎంపీడీఓలు, ఏపీఓలపై కలెక్టర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సరాసరి వేతనం పెంచడానికి వీలుగా కూలీల సంఖ్య ఎక్కువగా అవసరమయ్యే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా కంపోస్ట్ పిట్‌లు (ఒక్కోదానికి ఇద్దరు చొప్పున), ఫారం పాండ్‌లు (ఒక్కోదానికి 13 నుంచి 15 మంది చొప్పున) వంటి పనులకు ప్రాధాన్యమిస్తూ, ఎక్కువ మంది శ్రామికులను పనిలోకి తీసుకు రావాలని స్పష్టం చేశారు. వేతనదారులకు పని కల్పించడంలో జిల్లాలో ఈ వారం వెనుకబడిన వంగర, రామభద్రపురం, పూసపాటిరేగ, వేపాడ, చీపురుపల్లి, గంట్యాడ మండలాలపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 100 రోజులు పని కల్పన లక్ష్యంగా, 81–99 రోజులు మధ్య మరియు 71–80 రోజులు మధ్య పని చేసిన కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. నెల్లిమర్ల, చీపురుపల్లి నియోజికవర్గాలకు సంబంధించిన మినీ గోకులాల అంచనాలను త్వరితగతిన తయారు చేసి కార్యాలయానికి పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి శారదాదేవి, ఎంపిడివోలు, ఏపీడీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాకు పైప్ లైన్ ఏర్పాటు చేయాలి



**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** నాయుడుపేట మున్సిపాలిటీ పరిదిలోని 3,4 వార్డుల్లో తాగునీటి సరఫరా చేయడం కోసం ప్రత్యేక పైపు లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ 3వ వార్డు కౌన్సిలర్ రాయపు సరిత మున్సిపల్ కమీషనర్ షేక్.ఫజులుల్లాకు వినతిపత్రం అందజేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రాంతం మీదుగా టిడ్కో సముదాయానికి తాగునీటికి సరఫరా చేస్తున్న పైప్ లైన్‌కు 3, 4 వార్డుల్లో తాగునీటిని సరఫరా చేసేందుకు ప్రత్యేక కనెక్షన్ ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు రెడ్డి, డి ప్రసాద్, అనిల్ రెడ్డి, శేఖర్, రాజేష్ కుమార్, నాగేంద్రబాబు, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# వరసిద్ధి వినాయక స్వామి ఆలయ కాంపౌండ్ వాల్ శంకుస్థాపన

**సంగం, (రాజధాని వార్తలు):** అన్నారెడ్డిపాళెం – పల్లెపాలెం గ్రామంలో వరసిద్ధి వినాయక స్వామి ఆలయ కంపౌండ్ వాల్ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆలయ కంపౌండ్ వాల్ నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేశారు గ్రామ అభివృద్ధి దిశగా ముందడుగుగా సాగిన ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగింది.

ఈ శంకుస్థాపన కార్యక్రమానికి సంగం టీడీపీ మండల అధ్యక్షులు బాణ శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. ఆలయ పరిసరాలకు భద్రత, శోభను పెంచే లక్ష్యంతో ఈ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంగం సాగునీటి సంఘం అధ్యక్షులు షేక్ బాబు, అన్నారెడ్డిపాళెం టీడీపీ నాయకులు మెట్టు విజయ కృష్ణా రెడ్డి, దువ్వూరు సొసైటీ బ్యాంక్ చైర్మన్ బండ హరి కిషోర్ రెడ్డి, సంగం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల నాని తేజ, జనసేన నాయకులు డేగ నిరంజన్, భాను, అలాగే టీడీపీ నాయకులు రవేంద్ర, తిరుమల, కృష్ణయ్య, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## గవర్నర్ల వ్యవస్థపై గందరగోళం..!

'ప్రతి రాష్ట్రానికీ గవర్నర్‌తో కూడిన శాసన వ్యవస్థ ఉండవలెను..' అని రాజ్యాంగ అధికరణ 168 ప్రారంభమవుతుంది. ఆ శాసన వ్యవస్థలో శాసనసభ, శాసన మండలి ఉండవచ్చు లేదా ఒకే శాసనసభ ఉండవచ్చు. అసలు రాష్ట్ర శాసన వ్యవస్థలో గవర్నర్ ఉనికి అనవసరమనేది నా సునిశ్చిత అభిప్రాయం. ప్రజలు ఎన్నుకోని రాజ్యాంగ అధికారి ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కూడిన శాసనసభలో ఎందుకు భాగంగా ఉండాలి? శాసనసభ లేదా ఉభయ సభల నుద్దేశించి ప్రసంగించడం తదితర లాంఛనప్రాయమైన విధులను రాష్ట్ర శాసన వ్యవస్థలో భాగంగా కాకుండానే నిర్వహించవచ్చు. శాసన వ్యవస్థ సంబంధిత తన విధులను ఇంగ్లాండ్ రాజు ఇలానే నిర్వర్తిస్తారు కదా. శాసన వ్యవస్థలో గవర్నర్ నిర్వర్తించే నిజమైన పాత్ర బిల్లులకు అనుమతి మంజూరు చేయడమే. ఒక బిల్లు చట్టంగా రూపొందే ప్రక్రియను పూర్తి చేయడంలో గవర్నర్ ఆమోదం పొందడమనేది చాలా ముఖ్యమైన విషయం. శాసన వ్యవస్థ రాజ్యాంగ పరిమితులను అతిక్రమించకుండా ఉండేందుకు బిల్లులకు అనుమతి నివ్వడం లేదా తిరస్కరించే అధికారాలను ఒక వ్యక్తికి అప్పగించడమనేది తప్పనిసరి. అధికరణ 216 ఇలా పేర్కొన్నది: 'శాసనసభ, శాసన మండలి ఉన్నచో ఉభయసభలచే ఆమోదింపబడిన బిల్లును గవర్నర్ సమ్మతి కొరకు పంపవలెను. గవర్నర్ సమ్మతించినచో తన సమ్మతిని, సమ్మతించక నిలుపు చేసినచో నిలుపుదలనూ, ఒక వేళ రాష్ట్రపతి సమ్మతికి నివేదించుచున్న యెడల ఆ విషయాన్ని గవర్నర్ ప్రకటించవలెను. సమ్మతిని నిలుపు చేసినచో ఆ బిల్లును శాసనసభకు పునర్విచారణ చేయుమని కోరుతూ ఒక సందేశమును పంపవలెను'. ఈ అధికరణ ఇంకా ఇలా పేర్కొంది: 'గవర్నర్ సందేశానుసారం రాష్ట్ర శాసనసభ మరొకసారి చర్చను జరిపి గవర్నర్ సూచించిన మార్పులను అంగీకరిస్తే బిల్లులో వాటిని చేర్చి, గవర్నర్ సందేశాన్ని తిరస్కరించిన యెడల ఆ బిల్లును యథాతథంగా రాష్ట్ర శాసనసభ గవర్నర్‌కు తిరిగి బిల్లును పంపిన దానికి గవర్నర్ విధిగా సమ్మతిని ఇవ్వవలెను'. ఇది శాసన వ్యవస్థపై ఆరోగ్యకరమైన నియంత్రణ. అంతేగాని శాసననిర్మాణ ప్రక్రియలో ఉపద్రవాన్ని సృష్టించడానికి లైసెన్స్ ఎంత మాత్రం కాదు. అయితే గవర్నర్లు చేస్తున్నదేమిటి? ముఖ్యంగా ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో గవర్నర్లు అధికరణ 200 కింద తమకు లభించిన అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారు. శాసనసభ తన ఆమోదానికి పంపిన బిల్లులను తమ ఇష్టానుసారం నిలిపివేసేందుకు లైసెన్స్‌గా పరిగణిస్తున్నారు. ఈ భావనతోనే వారు పాకెట్ వీటోను ప్రయోగిస్తున్నారు. మరింత స్పష్టంగా చెప్పాలంటే జవాబుదారీతనం లేకుండా శాసనప్రక్రియను అడ్డుకుంటున్నారు. బిల్లులపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారు. బిల్లులను ఆమోదించడం లేదు. అలా అని తిరస్కరించడం లేదు. శాసనసభ పునఃపరిశీలనకూ పంపడం లేదు. రాష్ట్రపతి పరిశీలనకు సత్వరమే నివేదించడం లేదు. పాకెట్ వీటో అనేది ఒక నికార్సయిన దురుద్దేశం. శాసనసభ ఆమోదించిన బిల్లు రూపేణా వ్యక్తమైన ప్రజా సంకల్పాన్ని అడ్డుకోవడమే పాకెట్ వీటో లక్ష్యంగా ఉన్నది. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే పాకెట్ వీటోకు భారత రాజ్యాంగంలో అనుమతి లేదు. ఒక బిల్లును గవర్నర్‌కు నివేదించినప్పుడు ఆయన దానిని ఆమోదించాలి లేదా తిరస్కరించాలి లేదా సాధ్యమైనంత త్వరగా శాసనసభ పునఃపరిశీలనకు పంపాలి లేదా రాష్ట్రపతి పరిశీలనకు నివేదించాలని సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. 'పాకెట్ వీటో' రాజ్యాంగ విరుద్ధమని ఆ ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నిర్ణయాలను ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆమోదించింది. అయితే కొన్ని అంశాలపై ఈ రెండు ధర్మాసనాలూ విభేదించాయి. అయితే సామాన్య పౌరులు ఆందోళన చెందవలసినవి కావు. వాటిపై చర్చను న్యాయశాస్త్ర పండితులకు వదిలేద్దాం. శాసన సభ తనకు నివేదించిన బిల్లులపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్లకు నిర్దేశించిన కాలపరిమితి విషయమై సుప్రీంకోర్టు ధర్మాసనాల భిన్న దృక్కోణాలు సామాన్య పౌరులను కలవరపెడుతున్నాయి. ఇద్దరు సభ్యుల ధర్మాసనం కఠినమైన కాలపరిమితిని నిర్దేశించింది. ఆ గడువు తప్పనిసరి అని సూచించింది. విస్తృత ధర్మాసనం అందుకు అభ్యంతరం చెప్పింది. ఆ నిర్ణయాన్ని త్రోసిపుచ్చింది. 'రాజ్యాంగ అధికారులు తమ విధులను నిర్వర్తించడంలో సర్దుకుపోయే స్వభావాన్ని ప్రదర్శించాలని' సూచించింది. ఎటువంటి కాలపరిమితిని నిర్దేశించలేదు. ఇది రాజ్యాంగ చట్రంలో పొందుపరిచిన స్వాభావిక సరళత, విచక్షణను సూచిస్తుంది. సమాఖ్య ప్రజాస్వామ్య వ్యవస్థలో మారుతున్న విభిన్న సందర్భాలు, పరిస్థితులకు అనుగుణంగా శాసన నిర్మాణంలో సమతుల్యతను సాధించవలసిన అవసరమున్నదని ఐదుగురు సభ్యుల ధర్మాసనం స్పష్టం చేసింది. శాసన నిర్మాణంలో పాటించవలసిన ఈ సూత్రాలు సైద్ధాంతికంగా, రాజ్యాంగబద్ధంగా విమర్శాతీతమైనవి. అయితే డాక్టర్ అంబేడ్కర్ హెచ్చరికను కూడా సుప్రీం కోర్టు పరిగణనలోకి తప్పక తీసుకోవాలి. భారత రాజ్యాంగ సభ ముగింపు సమావేశం (25 నవంబర్ 1949)లో అంబేడ్కర్ ప్రసంగిస్తూ భారత ప్రజాస్వామ్య గమనం విషయమై కొన్ని సూచనాత్మక హెచ్చరికలు చేశారు: 'మన రాజ్యాంగ చట్టంలోని సుగుణాల గురించి నేను ప్రస్తావించను. ఎందుకంటే, రాజ్యాంగం ఎంత చక్కటిదయినప్పటికీ, దాన్ని పనిచేయించే పెద్దమనుషులు సరైనవారు కాకపోతే అది చెడ్డదే అవుతుంది. రాజ్యాంగం ఎంత చెడ్డదయినప్పటికీ దాన్ని పనిచేయించే పెద్ద మనుషులు మంచివారయితే, అది మంచిదే అవుతుంది. రాజ్యాంగ చట్ట స్వభావం మీదనే రాజ్యాంగం పని చేయడం ఆధారపడి లేదు. శాసన సభ, కార్యనిర్వాహక మండలి, న్యాయవ్యవస్థ లాంటి రాజ్యవ్యవస్థ విభాగాలను మాత్రమే రాజ్యాంగం అందించగలదు.

# డక్కిలి విద్యాభివృద్ధికి మరో మైలురాయి నవోదయ విద్యాలయం





**డక్కిలి, (రాజధాని వార్తలు):** సంగనపల్లిలో ఆర్డీవో స్థల పరిశీలన నవోదయ విద్యాలయం ఏర్పాటు "డక్కలి మండలానికి వరంగా నిలవనుంది నవోదయ పాఠశాల" డక్కలి మండలం సంగనపల్లి గ్రామ సర్వే నెంబరు 148/1లో ఉన్న సుమారు 24 ఎకరాల విస్తీర్ణంలోని భూమిని నూతన జవహర్ నవోదయ విద్యాలయం నిర్మాణానికి అనువుగా ప్రతిపాదించడంతో, శుక్రవారం గూడూరు ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ ఎం.బానుప్రకాశ్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. స్థల పరిశీలనలో భాగంగా ఆయన భూభాగం అనుకూలత స్థల సమతలీకరణ రోడ్డు సౌకర్యం విద్యుత్, త్రాగునీటి వసతులు సంబంధిత భూ రికార్డులు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అధికారుల అంచనా ప్రకారం ప్రతిపాదిత ప్రాంతం పాఠశాల భవన సముదాయ అభివృద్ధికి పూర్తిగా అనుకూలంగా ఉన్నట్లు భావిస్తున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే నవోదయ పాఠశాల భవన సముదాయం నిర్మాణానికి టెండర్ ప్రక్రియ ప్రారంభం కానుంది. డక్కలి పరిసర ప్రాంతాల్లో విద్యా అభివృద్ధికి ఇది కీలక మైలురాయిగా నిలవనుందని స్థానిక అధికారులు అభిప్రాయపడుతున్నారు. "డక్కలి మండలం విద్యారంగ ప్రగతికి ఇది అసలైన వరం" అంటూ తహసీల్దార్ ఎం. శ్రీనివాసులు అన్నారు.

# కార్పొరేటోడికి లక్షల ఎకరాలు ౦.౯౯ పైసలకే ధారపోస్తున్న చంద్రబాబు పేదోడికి 2 సెంట్లు ఇంటి స్థలం లేదంటారా

**- డబ్బులు చెల్లించిన అర్హులకు టిడ్కో ఇళ్ళను స్వాదీన పరచాలి - ప్రభుత్వ స్థలాల్లో ప్రస్తుతం నివాసం ఉంటున్న పేదలకు ఉన్న చోటనే పట్టాలు ఇవ్వాలి**

**- విజయనగరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్**






**విజయనగరం, (రాజధాని వార్తలు):** కార్పొరేటోడికి లక్షల ఎకరాలు ధారాదత్తం చేస్తున్న కూటమి పాలకులు పేదోడికి 2 సెంట్లు ఇంటి స్థలం అడిగితే మీనమేషాలు లెక్కిస్తున్న చంద్రబాబు మోసకారితానానికి నిదర్శనమని విజయనగరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బుగత అశోక్ విమర్శించారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయిలు ప్రభుత్వ ఆర్థిక సాయం అందించాలని, ప్రస్తుతం ప్రభుత్వ స్థలంలో ఇల్లు కట్టుకుని నివాసం ఉంటున్న వారికి ఉన్న చోటే పట్టాలు మంజూరు చేయాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని, డబ్బులు చెల్లించిన అర్హులందరికి టిడ్కో ఇళ్ళను స్వాదీన పరచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం సీపీఐ విజయనగరం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బుగత అశోక్ మాట్లాడుతూ సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునే కుటుంబాలకు ప్రభుత్వం సాయం అందిస్తే ఎన్నో కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. సర్వేల పేరుతో ప్రభుత్వం కాలక్షేపం చేస్తోందనే విమర్శలు విన్పిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణ ప్రక్రియ సక్రమంగా ముందుకు సాగలేదని కూటమి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సాయం పెంచడంతో ఇళ్లు కట్టుకునేందుకు సొంత స్థలం ఉన్న వారు చాలా మంది ముందుకొస్తున్నారనీ అన్నారు. పట్టణ ప్రాంతంలో రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలివ్వాలని గతంలో అనేకసార్లు అర్హులైన వారితో వ్యక్తిగత అర్జీలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలలో భాగంగా కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రెండు సెంట్లు, మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల అని చెప్పి ఇంతవరకు దాని గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అప్పులు చేసి ప్రభుత్వానికి డబ్బులు చెల్లించిన టిడ్కో ఇళ్ళను లబ్దిదారులకు పూర్తిగా అప్పగించకుండ నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయడంలో చంద్రబాబు కూటమి మీనమేషాలు లెక్కిస్తోందని విమర్శించారు. ప్రస్తుతం సచివాలయాల్లో ఇంటి స్థలం కోసం ధరఖాస్తు చేసుకోవడానికి వెళుతున్న లబ్దిదారులకు సొంత ఇళ్ళు లేకపోయినా ఇల్లు ఉన్నట్టుగా ఆన్లైన్ అయిపోయిందని సచివాలయ అధికారులు చెబితే నా పేరుతో ఇల్లు లేకపోయినా ఆన్లైన్లో ఎలా చూపిస్తుంది నా పేరుతో ఉన్న ఇల్లు ఎక్కడ ఉంది అని అర్జీదారులు అడిగిన ప్రశ్నలకు సమాధాం చెప్పకుండా మాట దాటావేస్తున్నారని తెలిపారు. అర్జీలు పెట్టుకున్న ప్రతి ఒక్కరి అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చెసే విధంగా సచివాలయ అధికారులకి పటిష్టమైన ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఇళ్ళ స్థలాలు, ఇంటి పట్టాలు, టిడ్కో ఇళ్ళు అర్హులకి ఇచ్చేవరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం నియోజకవర్గం సిపిఐ నాయకులు ఎస్.రంగరాజు, బూర వాసు మరియు ఇళ్ళ స్థలాల కోసం అర్జీలు చేసుకున్నవారు హాజరయ్యారు.

# కరప మండలంలో "పరిశుభ్ర హరిత గ్రామం" శిక్షణా కార్యక్రమం





**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్‌లోని కరప మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం "పరిశుభ్ర హరిత గ్రామం" శిక్షణా కార్యక్రమంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో జటావల్లభుల శ్రీనివాస్ కోర్సు డైరెక్టరుగా, డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావు సహాయ కోర్సు డైరెక్టర్‌గా వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో విజయవాడలోని ఆఫ్సీర్ డిపిఆర్ కమిషనర్ ఆదేశాల ప్రకారం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన గ్రామ సంక్షేమ సహాయకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగమైన థీమ్-5 "క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్"పై అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ అందించారు. పంచాయతీ కార్యదర్శి కొరిపల్లె పి.లక్ష్మీనారాయణ మార్గదర్శకత్వంలో ఫ్యాకల్టీ బృందం గ్రామాల్లో శుభ్రత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక సూచనలు తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి సాంకేతిక సహాయంగా గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, గ్రామ మహిళా పోలీసులు పాల్గొని సూచనలు అందించారు. ఈ శిక్షణ ద్వారా గ్రామీణ సముదాయాల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై మరింత చైతన్యం పెంపొందించడంతో పాటు కరప మండలంలో "క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్" లక్ష్య సాధనకు దోహదం చేస్తుందని అధికారులు తెలిపారు. గ్రామాల పరిశుభ్రత, పచ్చదనం, చెత్త నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పిస్తూ శిక్షణ విజయవంతంగా ముగిసింది.

# సంకల్ప బలం గట్టిదైతే ఏదైనా సాధించవచ్చు : డిఎస్పీ



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** సంకల్ప బలంతో గట్టిగా ప్రయత్నిస్తే దేనినైనా సాధించవచ్చునని పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరి రాజు అన్నారు. పోలీసు వృత్తిపై ఆసక్తి కలిగి స్వచ్ఛందంగా పోలీసులకు సహకరిస్తూ కష్టపడి కానిస్టేబుల్ జాబులను సంపాదించిన యువకులు దివాకర్, మణికంఠలను డీఎస్పీ శ్రీహరి రాజు సత్కరించి అభినందించారు. పెద్దాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చాలా కాలంగా వాలంటరీగా పరోక్షంగా సేవలందిస్తున్న దివాకర్ మణికంఠ అనే యువకులు ఎంతో కష్టపడి తాజాగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. దానితో ఆ ఇద్దరి యువకులను అభినందించాలనే కోరికతో డిఎస్పి ఉండగా సామర్లకోటకు చెందిన లైన్స్ క్లబ్ అధ్యక్షులు అమలకంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దివాకర్ మణికంఠలకు సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ పాల్గొని కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన యువకులిద్దరిని, వారికి పూర్తి సాకరాన్ని అందించి ప్రోత్సహించిన పెద్దాపురం సిఐ విజయశంకర్‌లను అభినందించారు. ఈ సందర్భంగా యువకులను పూలమాలలతో డీఎస్పీ సత్కరించి అభినందించారు.

# మహిళల భాగస్వామ్యంతో పూర్తి పరిశుభ్రత




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ఇంటి పరిసరాల పరిశుభ్రత విషయంలో మహిళలు భాగస్వాము లైతే సమాజంలో పూర్తి పరిశుభ్రత సాధ్యమవుతుందని ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, ఎంపీడీవో కే హిమ మహేశ్వరులు అన్నారు. పరిసరాల పరిశుభ్రత "క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్" సామర్లకోట మండల పరిధిలోని సర్పంచులు, ఉప సర్పంచులు, స్వయం సహాయక సంఘాలు, పంచాయతీ కార్యదర్శులు, ఎంఆర్‌సి సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్ గార్డులు, వివోఏలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. దీనిలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ సత్తిబాబు మాట్లాడుతూ మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏదీ ఉండదన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా కుటుంబాల ఆర్థిక వికాసానికి ఇప్పటి వరకు స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఎంతో కృషి చేశారన్నారు. ప్రస్తుతం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, గ్రామాల్లో ప్రజలు ఆరోగ్య సమస్యల బారిన పడకుండా ఉండేందుకుగాను రాష్ట్ర ప్రభు త్వం మహిళలను "పచ్చదనం - పరిశుభ్రత" కార్యక్రమంలో భాగస్వాములను చేస్తుంది అన్నారు. ఇంటిని శుభ్రంగా ఉంచుకునే విషయంలో మహి ళలు ఎంత శ్రద్ధ తీసుకుంటారో అదే శ్రద్ధలు పరిసరాల విషయంలో కూడా తీసుకోవాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరుగా పారిశుద్ధ్య సిబ్బందికి అందించేందుకు ఇప్పటికే ప్రత్యేక డబ్బాలను ఇంటింటికీ అందించగా వాటిలో తడి పొడి చెత్తలను వేరు చేసి సిబ్బందికి అందించడం ద్వారా దానినిదానిని వర్మీ కంపోస్ట్ కంపోస్ట్‌గా తయారుచేసి రైతులకు విక్రయించడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో సామర్లకోట మండలంలోని జీ మేడపాడు గ్రామంలోని, పెద్దాపురం మండలంలోని జి రాగంపేట గ్రామంలో తయారవుతున్న వర్మి కం పోస్టు దేశవ్యాప్తంగానే ఎంతో పేరు సంపాదించుకుందన్నారు. ఆ విధంగా ప్రతి గ్రామాన్ని తీర్చిదిద్దుకునేందుకు వీలుగా మహిళలు కృషి చేయాలన్నారు. శిక్షణలో ఎంపీడీవో హిమ మహేశ్వరి మాట్లాడుతూ మన ఇంటి బయట ఉన్న మురుగు కాలవల్లో వ్యర్ధాలను వేయకుండా మహిళలు జాగ్రత్త పడాలన్నారు. దానివల్ల డెంగ్యూ వంటి దోమలు పెరిగి అవి మన ఇళ్లలోకే ప్రవేశించి మనకు హాని కలిగిస్తున్నాయన్నారు. కాబట్టి మహిళలంతా మన ఇంటితో పాటు మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవడంలో బాధ్యత వహించాలన్నారు. అయితే ఈ శిక్షణపై పరీక్ష నిర్వహించి ప్రభుత్వ నుంచి ప్రశంసా పత్రాలను అందించే ఏర్పాటు ఉందని, సెక్షన్ లోని విషయాలను సమగ్రంగా తెలు సుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్‌చే పచ్చదనం పరిశుభ్రతపై పలు విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జగదీశ్వరి, సర్పంచులుసర్పంచులు, ఉప సర్పంచ్లు, గ్రీన్ కార్డులుగ్రీన్ గార్డులు, గ్రీన్ అంబాసిడర్లు గ్రీన్ అంబాసిడర్లు, పంచాయతీ సెక్రటరీలు, వివోఏలు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ధనుష్ మూవీ.. తెలుగు విషయంలో ఎందుకలా చేశారో?



కోలీవుడ్ స్టార్ నటుడు, టాలెంటెడ్ హీరో ధనుష్.. వరుస సినిమాలతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అటు హీరోగా.. ఇటు డైరెక్టర్‌గా బిజీగా గడుపుతున్నారు. రీసెంట్‌గా తేరే ఇష్క్ మే మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ప్రముఖ దర్శకుడు ఆనంద్ రాయ్ దర్శకత్వం వహించారు. మరోసారి ధనుష్‌తో ఆయన వర్క్ చేశారు. సినిమాలో ధనుష్ సరసన కృతి సనన్ హీరోయిన్‌గా నటించగా.. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందించారు. ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ టీ సిరీస్ బ్యానర్ పై భూషణ్ కుమార్, కిషన్ కుమార్, ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ నిర్మించారు. నవంబర్ 28వ తేదీన హిందీ, తమిళం భాషల్లో గ్రాండ్‌గా వరల్డ్ వైడ్‌గా విడుదల చేశారు. అయితే రొమాంటిక్ డ్రామాగా రూపొందిన తేరే ఇష్క్ మే సినిమా.. బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్‌ను అందుకుందనే చెప్పాలి. హిందీలో మొదటి రోజు రూ.16.06 కోట్లు రాబట్టిన ఆ మూవీ.. తమిళంలో దాదాపు రూ.70 లక్షలు రాబట్టింది. ఇండియా మొత్తంగా దాదాపు రూ.18 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. దీంతో తేరే ఇష్క్ మే మూవీ..సాలిడ్ ఓపెనింగ్స్‌ను రాబట్టిందనే చెప్పాలి. ముఖ్యంగా అనేక నగరాల్లో మంచి ఆక్యుపెన్సీ నమోదైంది. హైదరాబాద్‌లో కూడా అదిరిపోయే రీతిలో కలెక్షన్స్ లెక్కలు కనిపించాయి. అయితే ఇప్పుడు తెలుగు డబ్బింగ్ వెర్షన్ రిలీజ్ చేసి ఉంటే ఇంకా మంచి వసూళ్లు వచ్చేవని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. నిజానికి తేరే ఇష్క్ మే.. తెలుగులోనూ రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించారు. అమర కావ్యం అనే టైటిల్‌ను కూడా అనౌన్స్ చేశారు. కానీ ఏం జరిగిందో తెలియదు. థియేటర్స్‌లో విడుదల చేయలేదు.

అయితే హిందీ రొమాంటిక్ జోనర్ మూవీస్‌ను హైదరాబాద్ మూవీ లవర్స్.. ఎంతో ఇంట్రెస్ట్‌గా థియేటర్స్‌లో చూస్తారు. ఇది ఎప్పటి నుంచి జరుగుతున్న విషయమే. అది తెలిసినా కూడా మేకర్స్.. వచ్చి ఎలాంటి ప్రమోషన్స్ చేయలేదు. అలా జరిగి ఉంటే ఇంకా వసూళ్లు పెరిగేవి. ఇప్పటికైనా మించిపోయింది లేదని చెప్పాలి. హైదరాబాద్ వచ్చి పోస్ట్ ప్రమోషన్స్ నిర్వహిస్తే కచ్చితంగా లాభం ఉంటుంది. మరి తేరే ఇష్క్ మే మేకర్స్.. తెలుగు వెర్షన్‌లో ఎందుకు ముందు అలా చేశారో.. ఇప్పుడు ఏం చేయనున్నారో వారికే తెలియాలి.


# నిఖిల్ స్వయంభు.. ఓవర్సీస్‌లో నెవ్వర్ బిఫోర్ డీల్



'కార్తికేయ 2' నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌ను ఎలా మార్చేసిందో అందరికీ తెలిసిందే. అప్పటి వరకు ఒక మినిమమ్ గ్యారెంటీ హీరోగా ఉన్న నిఖిల్, ఆ సినిమాతో పాన్ ఇండియా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇప్పుడు ఆ మార్కెట్‌ను స్టాండర్డ్‌గా మార్చుకునే పనిలో పడ్డాడు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న భారీ పీరియాడిక్ చిత్రం 'స్వయంభు'పై ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. తాజాగా జరిగిన ఒక బిజినెస్ డీల్ నిఖిల్ రేంజ్‌ను గట్టిగానే హైలెట్ చేస్తోంది. సాధారణంగా టైర్ 2 హీరోల సినిమాలకు ఓవర్సీస్‌లో ఒక లిమిటెడ్ మార్కెట్ ఉంటుంది. కానీ 'స్వయంభు' ఆ పరిధులు దాటేసింది. ఈ సినిమా ఓవర్సీస్ హక్కులు ఏకంగా రూ. 7 కోట్లకు అమ్ముడయ్యాయట. నిఖిల్ కెరీర్‌లోనే ఇది ఆల్ టైమ్ హయ్యెస్ట్ రికార్డ్. ఒక టైర్ 2 హీరో సినిమాకు విడుదలకు ముందే ఈ స్థాయి ఆఫర్ రావడం అంటే మామూలు విషయం కాదు. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ 'ఫార్స్ ఫిలిం' ఈ హక్కులను ఫ్యాన్సీ రేటుకు సొంతం చేసుకుంది. సాధారణంగా పెద్ద స్టార్ల సినిమాలను కొనుగోలు చేసే ఈ సంస్థ, నిఖిల్ సినిమాపై ఇంత భారీ మొత్తం వెచ్చించిందంటే.. కంటెంట్ మీద వారికి ఎంత నమ్మకం ఉందో అర్థం చేసుకోవచ్చు. పాన్ ఇండియా రేంజ్‌లో ఈ సినిమా వర్కవుట్ అవుతుందని బయ్యర్లు గట్టిగా నమ్ముతున్నారు. ఈ భారీ డీల్‌కు ప్రధాన కారణం ఇటీవల విడుదలైన మేకింగ్ వీడియోనే అని చెప్పాలి. 'రైజ్ ఆఫ్ స్వయంభు' పేరుతో వదిలిన ఆ వీడియోలో విజువల్స్, యుద్ధ సన్నివేశాలు, నిఖిల్ మేకోవర్ చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఇది రెగ్యులర్ బడ్జెట్ సినిమా కాదని, ఒక విజువల్ వండర్ అని క్లారిటీ రావడంతో బిజినెస్ వర్గాల్లో హీట్ పెరిగింది. నిర్మాతలు ఎక్కడా రాజీ పడకుండా ఈ సినిమాను నిర్మించడం, టెక్నికల్ గా హై స్టాండర్డ్స్ మెయింటైన్ చేయడం సినిమాకు ప్లస్ అయ్యింది.

రూ. 7 కోట్ల బిజినెస్ జరగడంతో, ఇప్పుడు సినిమాపై బాధ్యత మరింత పెరిగింది. ఓవర్సీస్ లో ఈ టార్గెట్ ను రీచ్ అవ్వాలంటే సినిమాకు హిట్ టాక్ రావడం చాలా ముఖ్యం. ఏదేమైనా 'స్వయంభు' బిజినెస్ లెక్కలతో నిఖిల్ తన సత్తా చాటాడు. 2026 ఫిబ్రవరి 13న విడుదల కానున్న ఈ చిత్రం, బాక్సాఫీస్ దగ్గర కూడా ఇదే జోరు చూపిస్తే నిఖిల్ స్టార్ డమ్ నెక్స్ట్ లెవెల్ కు వెళ్లడం ఖాయం. ఈ రికార్డు డీల్ తో సినిమాపై ఉన్న అంచనాలు డబుల్ అయ్యాయి. ఇక కలెక్షన్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో చూడాలి.

# బోర్డర్ దాటాలంటే మాత్రం నో అనేస్తా!



అందాల రాశీఖన్నా టాలీవుడ్, కోలీవుడ్ ప్రయాణం ఎలా సాగిందన్నది చెప్పాల్సిన పనిలేదు. రాశీఖన్నాకి వచ్చినన్నీ అవకాశాలు మరే నటికి రాలేదు. జయాపజయాలతో సంబంధం లేకుండా రెండు భాషల్లోనూ అవకాశాలు అందుకుంది. మీడియం హీరోలకు పర్ఫెక్ట్ జోడీగా సెట్ అయింది. అందం, అభినయం అనే అర్హతలు మాత్రమే అమ్మడికి అవకాశాలు కల్పించాయి. నటిగా మాత్రం ఏ సినిమాలోనూ తనదైన ముద్ర వేసింది లేదు. మరి వాటి ఫలితాల సంగతేంటి? అంటే పని చేయడం వరకే తప్ప ఫలితం మాత్రం ఆశించొద్దు అన్నట్లే సాగింది. అయితే ఇవన్నీ కమర్శియల్ చిత్రాలు మాత్రమే. నటనకు ఆస్కారం ఉన్నవి కొన్ని చిత్రాలే. కానీ వాటిలోనూ తన మార్క్ వేయలేకపోయింది. అయితే ఈ వాస్తవాన్ని రాశీ ఖన్నా చాలా ఆలస్యంగా గమనించింది. తనలో రియలైజేషన్ ఇప్పుడు మొదలైంది. ఈ నేపథ్యంలో తదుపరి సినిమాల విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటానంటోంది. దక్షిణాదికి భిన్నంగా బాలీవుడ్‌లో కెరీర్ బిల్డ్ చేసుకుంటానంది. కేవలం నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు తప్ప కమర్శియల్ పాత్రలు పోషించనుంది. ఈ విషయంలో ఎంత మాత్రం రాజీ పడనంటోంది. కథా బలమున్న చిత్రాలతోనే తనని తాను ప్రూవ్ చేసుకోగలనంటోంది. ఈ క్రమంలో వెండి తెరపై బోర్డర్ దాటి నటించాల్సి వస్తే మాత్రం నో చెబుతానంది. సీన్ డిమాండ్ చేసిందని హద్దులు దాటి నటించాలనే ప్రపోజల్ వస్తే గనుక అలాంటి అవకాశాలు తనకు వద్దని నిర్మొహమాటంగా చెప్పేస్తానంది. నటిగా తాను మరీ అంతగా దిగజారి పని చేయాల్సిన అవసరం లేదంది. ప్రతీ నటికి ఓ కంఫర్ట్ జోన్ ఉంటుందని, ఈ విషయంలో ఎవర్నీ జడ్జ్ చేయకూడదన్నది తన అభిప్రాయంగా చెప్పుకొచ్చింది. మద్రాస్ కేఫ్ అనే హిందీ చిత్రంతో బాలీవుడ్‌లో పరిచయమైన రాశీఖన్నా అక్కడ కొనసాగలేదు. సౌత్ సినిమాలపై ఆసక్తితో ఇక్కడే పని చేసింది. ఆ తర్వాత మళ్లీ యోధతో బాలీవుడ్‌లో రీలాంచ్ అయింది. ది సబర్మతి రిపోర్ట్, 120 బహదూర్ లాంటి చిత్రాల్లో నటించింది. ఈ రెండు సినిమాల్లో అమ్మడి పాత్రకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం హిందీలో బ్రిడ్జ్, తాల్కోన్ మెయిన్ ఏక్ చిత్రాల్లో నటిస్తోంది. అలాగే కొన్నికొత్త కథలు కూడా విందని..వాటికి త్వరలోనే సైన్ చేస్తుందని సమాచారం. తెలుగులో పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తోన్న ఉస్తాద్ భగత్ సింగ్‌లో నటిస్తోంది. అమ్మడి రీసెంట్ రిలీజ్ మరో తెలుగు సినిమా తెలుసు కదా ఆశించిన ఫలితాలు సాధించలేదు.

# ముగింపు వేళ బేబమ్మ బ్లాక్ బస్టర్ కొట్టేనా?



కస్టడీతో కృతిశెట్టి అలియాస్ బేబమ్మ కోలీవుడ్‌లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. కానీ ఈ సినిమా అమ్మడికి నిరాశనే మిగిల్చింది. ఆమెతో పాటు, నాగ చైతన్యకు కస్టడీ కలిసి రాలేదు. తెలుగు, తమిళ్‌లో రూపొందిన సినిమా రొటీన్ థ్రిల్లర్ చిత్రంగా బాక్సాఫీస్ వద్ద తేలిపోయింది. అప్పటికే కృతిశెట్టి తెలుగు సినిమాలతో ఫ్లాప్‌లు ఎదుర్కొంటుంది. కస్టడీతో హిట్ అందుకుంటే అక్కడైనా స్థిరపడొచ్చు అన్న ఆలోచనలో ఉంది. కానీ పరాజయం ఆలోచనలో పడేసింది. దీంతో మలయాళంలో ఎంట్రీ ఇచ్చింది. అక్కడ మాత్రం ఏఆర్ఎమ్‌తో గత ఏడాది మంచి విజయాన్నే అందుకుంది. కానీ అమ్మడు ఇంకా అక్కడ సెకెండ్ ప్రాజెక్ట్ కి సైన్ చేయలేదు. మరి కొత్త ఏడాదైనా మాలీవుడ్ నుంచి గుడ్ న్యూస్ చెబుతుందేమో చూడాలి. ఆ సంగతి పక్కన బెడితే అమ్మడు తాజాగా రెండు తమిళ సినిమాలతో ప్రేక్షకుల ముం దుకు రావడానికి రెడీ అవుతుంది. అవి రెండు ఒకే నెలలో విడుదల కావడం విశేషం. ఇంతకీ ఏంటా ప్రాజెక్టులు అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. కార్తీ హీరోగా నలన్ కుమార్ స్వామి దర్శకత్వంలో వా వాతయార్ తెరకెక్కిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం తెలుగులో అన్నగారు వస్తున్నారు టైటిల్‌లో అనువాదమైంది. ఇందులో హీరోయిన్‌గా కృతి శెట్టి నటించింది. ఈ చిత్రం అన్ని పనులు పూర్తి చేసుకుని డిసెంబర్ 5న చిత్రం రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. కార్తీ నుంచి మరో పక్కా ఎంటర్ టైనర్ ఖాయమనే పాజిటాక్ మొదలైంది. అలాగే కోలీవుడ్ యువ సంచలనం ప్రదీప్ రంగనాథ్‌కి జోడీగా లవ్ ఇన్సురెన్స్ కంపెనీలోనూ కృతిశెట్టినే హీరోయిన్‌గా నటించింది. విగ్నేశ్ శివన్ దర్శకత్వం వహించిన సినిమా ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా వీలు పడలేదు. ఎట్టకేలకు అన్ని పనులు పూర్తి చేసుకుని డిసెంబర్ 18న ఈచిత్రం రిలీజ్ అవుతుంది. తెలుగులోనూ ఈ సినిమా పెద్ద ఎత్తున రిలీజ్ అవుతుంది. టాలీవుడ్ యువతలో ప్రదీప్‌కి మంచి క్రేజ్ ఉంది.

ఈ నేపథ్యంలో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. సినిమాలో నయనతార కూడా గెస్ట్ రోల్ పోషించడంతో మరింత హైప్ క్రియేట్ అవుతుంది. ఇలా రెండు తమిళ సినిమాలతో కృతి శెట్టి ఒకే నెలలో ప్రేక్షకుల ముందుకొస్తుంది. ఇంత వరకూ అమ్మడి కెరీర్‌లో ఇలాంటి రిలీజ్ సన్నివేశం చోటు చేసుకోలేదు. దీంతో కృతి ఎంతో ఎగ్జైట్ అవుతుంది. ఈ సినిమా ఫలితాలు కృతి శెట్టికి కీలకమే. ఇవి విజయం సాధిస్తే తమిళ్‌లో బిజీ అవ్వడానికి అవకాశం ఉంటుంది. మరి కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టే ముందు అమ్మడి సౌండింగ్ ఎలా ఉంటుందో చూడాలి.

# వెంకటచలం, సర్వేపల్లిలో ఎన్ఎస్ఎస్ శిబిరం - 5వ రోజు ఉత్సాహం




**వెంకటచలం, (రాజధాని వార్తలు):** మండలంలోని సర్వేపల్లి గ్రామంలో జరుగుతున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం శుక్రవారం ఐదో రోజుకు చేరుకుంది. బిట్-2 పరిధిలో నిర్వహి స్తున్న ఈ శిబిరంలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ ఎస్ యూనిట్-5 విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

**రక్త పరీక్షలు, కంటి చూపు వైద్య శిబిరం**

విద్యార్థుల సహకారంతో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ మరియు విక్రమ సింహపురి యూనివర్సిటీ NSS Unit-5 సంయుక్తంగా ఉచిత వైద్య పరీక్షలను అందించారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. మొత్తం 80 మందికి కంటి చూపు పరీక్షలు, 75 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో విద్యార్థులు, ట్రస్ట్ సభ్యులు సమిష్టిగా కృషి చేశారు.

**ఆరోగ్య అవగాహన ర్యాలీ**

వైద్య సేవల అనంతరం, గ్రామ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా "ఆరోగ్యమే మహాభాగ్యం" నేపథ్యంలో వ్యక్తిగత పరిశుభ్రత, సరైన ఆహారపు అలవాట్లు, నిత్య వ్యాయామం ద్వారా లభించే ప్రయోజనాలు వంటి అంశాలను ప్రజలకు వివరించారు. విద్యార్థులు నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వహించగా, స్థానిక ప్రజలు ఆసక్తిగా వీక్షించి వారి సేవాభావాన్ని అభినందించారు.

**శిబిరం ముగింపు వివరాలు**

ఎన్ఎస్ఎస్ శిబిరం ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగనుందని, మిగిలిన రోజుల్లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ పి.బి.సుచరిత తెలిపారు.

# ప్రజలందరికీ గోదావరి రక్షిత జలాలు

## - గోదావరి పైపులైన్ ప్రాజెక్టుకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** గోదావరి రక్షిత జలాలను గ్రామాల్లోని ఇంటింటికి, ప్రజలందరికీ చేరవేసే లక్ష్యంతో భారీ పైపులైన్ ప్రాజెక్టు పనులు చేపట్టినట్లు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, బీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) లు పేర్కొన్నారు. సామర్లకోట మండలం పనసపాడు గ్రామంలో "జల్ జీవన్ మిషన్" నిధులు రూపాయలు రూ. 1650 కోట్లు వ్యయంతో చేపట్టనున్న పైప్ లైన్ నిర్మాణం పనులకు గురువారం సాయంత్రం ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబులు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు రూరల్ వాటర్ సప్లై శాఖ ఆధ్వర్యంలో ధవలేశ్వరం నుండి సామర్లకోట సహా పరిసర గ్రామాలకు స్వచ్ఛమైన గోదావరి నీరు అందించేందుకు ప్రభుత్వం కీలక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.1650 కోట్ల భారీ నిధులు కేటాయించగా, మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పైపులైన్ ఏర్పాటు, ఇతర నిర్మాణ పనులను చేపట్టనుందన్నారు. రెండేళ్లలోగా మొత్తం పనులు పూర్తిచేసి ప్రతి ఇంటికీ గోదావరి రక్షిత నీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. ధవలేశ్వరం వద్ద ప్రాజెక్టుకు చెందిన వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మించి అక్కడ నుంచి నేరుగా ఫిల్టర్ జలాలను గ్రామాలకు అనుసంధానం చేస్తూ పైప్ లైన్ల ద్వారా పంపనున్నారు. మండలంలోని ఉండూరు, పెద్ద బ్రహ్మదేవం గ్రామాల వద్ద గోదావరి జలాల పైప్ లైన్‌ల ఇన్‌లెట్‌లు ఏర్పాటు చేయ డం జరుగుతుందన్నారు. పనసపాడు దేవి ఫిషరీస్ పరిశ్రమ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ పబ్లిక్ వాటర్ స్కీమ్ శంకుస్థాపన కార్యక్రమం ఏపీ ఎన్జీవో కాలనీ పంచాయతీ సామాజిక స్థలంలో జరిగింది. గ్రామానికి అదనంగా ఒక కొత్త వాటర్ ట్యాంక్‌ను కూడా ప్రభుత్వం శాంక్షన్ చేసినట్లు చెప్పారు. అలాగే పి వేమవరం గ్రామంలో రూ. 49.50 లక్షలు వ్యయంతో నిర్మించిన వాటర్ ట్యాంక్ పనులను ఎమ్మెల్యే రాజప్ప ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచి చీకట్ల వెంకటేష్, కూటమి నాయకులు విత్తనాల వెంకటరమణ, నూనె రామారావు, అందుగుల జార్జి చక్రవర్తి, సామర్లకోట మండల టిడిపి అధ్యక్షుడు ముసిరెడ్డి శ్రీరాములు, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ ఎన్ ఎస్ స్వామి, ఏఈ సుభాషిని, ఉండూరు సొసైటీ అధ్యక్షుడు బచ్చల జేమ్మి పనసపాడు పంచాయతీ వార్డు సభ్యులు, బూత్ ఇన్‌చార్జిలు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వింజమూరులో కొత్త అన్నా క్యాంటీన్ భవనం : ఎమ్మెల్యే కాకర్ల సురేష్, జాయింట్ కలెక్టర్





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వింజమూరు మండల కేంద్రంలో కొత్తగా నిర్మాణం పూర్తిచేసుకున్న అన్నా క్యాంటీన్ భవనాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ , జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లుతో కలిసి స్వయంగా సందర్శించి, పరిశీలించారు. నిర్మాణ పనులు, వసతులు, ప్రజలకు అందించాల్సిన సేవలపై సమగ్రంగా అవగాహన తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతి నియోజక వర్గములో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి పేద ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలని సంకల్పం చేశారు. ఇందులో భాగంగా వింజమూరు ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని తక్కువ ధరలో అందించేందుకు అన్నా క్యాంటీన్ ఎంతో ఉపయోగకరంగా ఉండబోతోందని తెలిపారు. అన్ని ఏర్పాట్లు వేగంగా పూర్తి చేస్తున్నామని, అత్యంత త్వరలో క్యాంటీన్‌ను ప్రజల సేవకు అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల ద్వారా పేదల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఇది ఒక ముఖ్యమైన అడుగు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఘనంగా కందుల బద్రీనాథ్ పుట్టినరోజు వేడుకలు

## - అరుణాచలం లింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు కుమారుడు కందుల బద్రీనాథ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరెళ్ల కోనేరు ప్రాంతంలో గల అరుణాచల లింగేశ్వర శివాలయంలో బద్రీనాథ్, సుప్రియ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయానికి శఠగోపం, ఉద్ధరిణి, పళ్లెం బహూకరించారు. ఈ సందర్భంగా పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కందుల నాగరాజు, కందుల కేదార్నాథ్, స్వాతి దంపతులు, కుటుంబ సభ్యులు, కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ్ శివ శ్రీనివాసరావు శ్రీ తాడూరి రామ్‌ను కలిసిన జనసేన పార్టీ నాయకులు బత్తల శ్రీకాంత్





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నేడు జనసేన మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పదవీ బాధ్యతలు తీసుకోబోతున్న జనసేన పార్టీ స్టేట్ ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ కళ్యాణ్ శివ శ్రీనివాస రావు (కేకే)ని మరియు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ తళ్లూరి రామ్‌ని నెల్లూరు నగర మూడో డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తల శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం సుపరిపాలనపై పేదలు మహిళలు ఎక్కడికి వెళ్ళినా తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారని ఈ సందర్భంగా శ్రీకాంత్ తెలియజేశారు.

# "మహాత్మ జ్యోతిరావు పూలేకు కాకాణి ఘన నివాళి"





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నివాళులర్పించిన రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. తమ జీవితకాలం మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి భాయి పూలే. కూటమి పాలనలో జ్యోతిరావు పూలేలాంటి మహనీయుల ఆశయాలు అడుగంటిపోతున్నాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జ్యోతిరావు పూలే లాంటి మహనీయుల ఆశయాల ఆచరణ కోసం నిరంతరం కృషిచేస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. మహిళల కోసం, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన నాయకుడు మన జగన్మోహన్ రెడ్డి. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన జగన్మోహన్ రెడ్డి వల్లే సాధ్యమని ప్రజలు భావిస్తున్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా, సమాజాభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులర్పిస్తుంది. మహాత్మ జ్యోతిరావు పూలే కృషి ఫలితంగా నేడు మహిళలు విద్యను అభ్యసించడంతో పాటు, అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారు. మొదటి మహిళా అధ్యాపకురాలు సావిత్రిభాయి పూలేని భారతదేశానికి అందించిన ఘనత మహాత్మ జ్యోతిరావు పూలేది. అంటరానితనం నిర్మూలనకు, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. కూటమి పాలనలో ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగడం లేదు. మహాత్ముల ఆశయ సాధన జగనన్నతోనే సాధ్యం. -మహాత్మ జ్యోతిరావు పూలే.

ఆశయాలకు అనుగుణంగా అన్ని వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తి మన జగనన్న. మహిళలను సాధికారత వైపు అడుగులు వేయించిన ఘనత మన జగనన్నది. మహిళాభి వృద్ధి కోసం కృషిచేసిన జగనన్నతో కలిసి నడవడం సంతోషంగా ఉంది. జగనన్న మళ్ళీ తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలం దరూ కోరుకుంటున్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తున్నాం.

# ఘనంగా "బాల్య వివాహ ముక్త భారత్"




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ట్రస్ట్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సంయుక్తంగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సామర్లకోట మండలం మాధవ పట్నం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్‌లో బాల్య వివాహ ముక్త భారత్ ప్రతిజ్ఞ, ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జి.ఉష, గ్రామ సర్పంచి యమ్ సుగుణమ్మ, యమ్‌పిటిసి జి కృష్ణ అర్జునరావులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపివో ఉష మాట్లాడుతూ నవంబర్ 27, 2024 నుండి "బాల్య వివాహ ముక్త భారత్" అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. దేశంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహ నిరోధ చట్టం 2006 ప్రకారం బాల్యవివాహాలు ఒక సాంఘిక దురాచారం నేరం, బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలన్నారు. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ, ప్రభుత్వ అధికారులకు తెలియపరచాలని లేదంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా 27 నవంబర్ 2025 నుండి 8 మార్చ్ 2026 వరకు 100 రోజుల అవగాహన కార్యక్రమాలును క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ నిర్వహించడం జరుగుతుందన్నారు. బాల్య వివా హాలు జరగకుండా కాపాడాల్సిన బాధ్యత సమాజ ములో అందరిపైన ఉందన్నారు. ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహించిన మరియు సహకరించిన లేదా 18 సంవత్సరాలు అమ్మాయికి నిండకుండా, 21 సంవత్సరాలు పూర్తి కాకుండా అబ్బాయికి వివాహం చేసిన బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం లేదా పోక్సో చట్టం చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. బాలల విద్య, భద్రత కోసం ప్రతీ పౌరుడు గళాన్ని వినిపించాలని, బాల్య వివాహ ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇవ్వాలని అన్నారు. అందులో బాగంగానే ఈరోజు జిల్లాలోని అన్ని గ్రామాలలో క్యాండిల్ లైట్ ర్యాలీ, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ కమ్యూనిటీ సోషల్ వర్కర్ బి లక్ష్మీ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు, సూపర్వైజర్ నళిని, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రైతులకు యూరియా పంపిణీ

**డక్కిలి, (రాజధాని వార్తలు):** మాధవయపాలెం సొసైటీ పరిధిలోని రైతులకు శుక్రవారం యూరియా పంపిణీ జరిగింది. ప్రతి రైతుకు యూరియా అందుతుందని ఎవరు కూడా ఆందోళన పడాల్సిన పనిలేదని మాజీ జెడ్పిటిసి మాధవయపాలం సొసైటీ అధ్యక్షులు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు మాట్లాడారు. రైతులు యూరియా కార్డులను స్థానిక రైతు భరోసా కేంద్రాల వద్ద తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోకూరు రమేష్ నాయుడు,పిపి చౌదరి పోకూరు పుల్లయ్య నాయుడు తదితరులున్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి





**నాయుడుపేట, (రాజధాని వార్తలు):**సామాజిక సమానత్వం కోసం కృషిచేసిన సామాజికవేత్త,దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. శుక్రవారం నాయుడుపేట పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ జ్యోతి రావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల వివక్షణ రూపుమాపి సామాజిక సమానత్వం సాధించడం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు ఎనలేని కృషి చేశారని కొనియాడారు.మహిళా విద్యా విధానాన్ని తీసుకురావడం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే తన సతీమణి సావిత్రిబాయి పూలేని విద్యాధికురాలుగా తీర్చిదిద్ది ఉపాధ్యాయినిగా మార్చగలిగారని కొనియాడారు. అణగారిన వర్గాలకు సామాజిక సమానత్వం సాధించేందుకు మార్గదర్శకులు అయ్యారని అన్నారు. వారి ఆశయాలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ జడ్ శివప్రసాద్, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బా రావు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వలపాటి మస్తాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి,పసల గంగా ప్రసాద్, పోట్లపూడి రాజేష్, అశోక్ రెడ్డి, గోను బాబు,కందల కృష్ణారెడ్డి, పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్, పలుకూరు ముత్యాలయ్య కాపులూరు చక్రపాణి, బల్లి ముత్యాలయ్య, ఎస్ కృష్ణయ్య, నిత్య కృష్ణారెడ్డి, వినుకొండ ధనంజయ, అవధానం సుధీర్, చెందేటి సుజాత, సంపూర్ణమ్మ, హైమా, మొండెం బాబు, ఆబోతుల బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సత్వర పరిష్కారం చర్యలు చేపట్టాలి : ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ





**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** ప్రజల సమస్యలకు ఆయా శాఖల అధికారులు సత్వర చర్యలు చేపట్టి పరిష్కరించాలని ఎమ్మెల్యే విజయశ్రీ ఆదేశించారు. శుక్రవారం పరిపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నాయుడుపేట తాసిల్దార్ కార్యాలయంలో "ప్రజా దర్బార్" కార్యక్రమం నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు. వచ్చిన 90 ఫిర్యాదుల్లో అత్యధికంగా 55 రెవెన్యూ శాఖ సమస్యలపై అర్జీలను సమర్పించారు. పంచాయితీ రాజ్ శాఖ ఫిర్యాదులు 15, ఇతర శాఖల నుండి 20 వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వర పరిష్కారం చూపి ఇది మంచి ప్రభుత్వం అనే నమ్మకాన్ని కలిగించేలా అధికారులు పనిచేయాలని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల పనితీరు సక్రమంగా లేవని, నిరంతర పర్యవేక్షణ ఉండాలని సిడిపిఓకు ఆదేశించారు. నియోజకవర్గంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకం పేదలకు వరమైనప్పటికీ ప్రజల్లో అవగాహన లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. లాభదాయకమైన పండ్ల తోటల పెంపకానికి ప్రజలను చైతన్య పరిచే అధిక దిగుబడి, ఆర్థిక రాబడినిచ్చే ఫల సాగు విధానాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి కుటుంబంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఆయా శాఖల అధికారులు వారి దృష్టికి వచ్చినప్పుడు నిర్లక్ష్యం వహించకుండా పరిష్కార మార్గం చూపాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట వ్యవసాయ శాఖ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, తాసిల్దార్ రాజేంద్ర, ఎంపీడీవో సురేష్ బాబు, వ్యవసాయ శాఖ ఏడి నాగార్జునసాగర్, ఏవో గణేష్, సిడిపిఓ, వెలుగు ఏపీఎం, ఉపాధి హామీ ఏపీఓ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కందల కృష్ణారెడ్డి, 786 రఫీ, చంద్రారెడ్డి, కట్టా రమణారెడ్డి,అమవరపు సత్యం, నిత్యా కృష్ణారెడ్డి,శ్రీరాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# "మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 18వ డివిజన్ నందు "రచ్చబండ" కార్యక్రమం : ఆనం విజయకుమార్ రెడ్డి









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మాజీ ముఖ్యమంత్రి వర్యులు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం,18వ డివిజన్ శ్రీ నాగ సాయి మందిరము నందు "రచ్చబండ" కార్యక్రమం నిర్వహించి 'ప్రజా ఉద్యమం' సంతకాల సేకరణ కార్యక్రమం 18వ డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి సేకరించడం జరిగింది.

ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, నెల్లూరు నగర అధ్యక్షుడు బొబ్బల శ్రీనివాస్ యాదవ్, నెల్లూరు రూరల్ మండల అధ్యక్షులు పుచ్చలపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి, 18వ డివిజన్ ఇంచార్జ్ భాను ప్రకాష్ రెడ్డి, 18వ డివిజన్ నాయకులు రామకృష్ణారెడ్డి, షబ్బీర్ భాష, రియాజ్ భాషా, నారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి, మధు, దిలీప్ కుమార్, ప్రతాప్ రెడ్డి, దార్ల శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు చెన్నారెడ్డి ప్రభాకర్ రెడ్డి, 23వ డివిజన్ ఇంచార్జ్ మల్లికార్జున్ రెడ్డి, 38వ డివిజన్ ఇంచార్జ్, అలీమ్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ సాంస్కృతిక విభాగ అధ్యక్షురాలు శారద, బషీరా, రాజారెడ్డి, నిసర్, తదితరులు పాల్గొన్నారు.

# సార్క్ సాహిత్య పురస్కార గ్రహీత డా. పెరుగు రామకృష్ణకు ఘన సన్మానం

**- అంతర్జాతీయ స్థాయిలో తెలుగు కీర్తిని చాటారు : వి.ఎస్.యూ వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు**

**- తొలి తెలుగు రచయితగా ఎంపికైన డా. రామకృష్ణకు విశ్వవిద్యాలయం అభినందనలు**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** 2025 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక 'సార్క్ సాహిత్య పురస్కారం' దక్కించుకున్న తొలి తెలుగు రచయితగా రికార్డు సృష్టించిన డా. పెరుగు రామకృష్ణను విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఘనంగా సత్కరించింది. శుక్రవారం ఉదయం విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు.. డా. రామకృష్ణను శాలువాతో సత్కరించి, సాదరంగా అభినందించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తెలుగు సాహిత్య రంగానికి డా. రామకృష్ణ చేస్తున్న సేవలు ఎంతో విశిష్టమైనవని కొనియాడారు. అంతర్జాతీయ వేదికపై ఈ పురస్కారాన్ని అందుకోవడం ద్వారా ఆయన తెలుగు భాషా ప్రతిష్ఠను, తెలుగువారి ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేశారని ప్రశంసించారు. ఒక తెలుగు రచయితకు ఈ గౌరవం దక్కడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. డా. పెరుగు రామకృష్ణ ఈ సందర్భంగా సార్క్ రచయితలు రచించిన విలువైన పుస్తకాల సంపుటిని విశ్వ విద్యాలయానికి బహూకరించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ అభినందన కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డా. మైల. త్యాగరాజు, తెలుగు అధ్యాపకులు డా.సి. రాజారామ్, డా.టి. విమల తదితరులు పాల్గొని డా. రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

# 47వ డివిజన్‌లో శానిటేషన్‌పై పర్యటన

**- ఎంహెచ్‌ఓ కనకాద్రితో కలిసి కార్పొరేటర్ రామకృష్ణ సమగ్ర తనిఖీలు**



47వ డివిజన్‌లో శానిటేషన్‌పై పర్యటన: ఎంహెచ్‌ఓ కనకాద్రితో కలిసి కార్పొరేటర్ రామకృష్ణ సమగ్ర తనిఖీలు

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మున్సిపల్ పరిపాలన మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయ ణ సహకారంతో నెల్లూరు సిటీ 47వ డివిజన్ పరిధిలోని జండా వీధి, గర్భి వీధి ప్రాంతాల్లో శానిటేషన్ పనులను నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ కనకాద్రి, 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రామకృష్ణ మాట్లాడుతూడివిజన్‌లో శానిటేషన్ పరిస్థితులు గణనీయంగా మెరుగయ్యాయని, శానిటేషన్ ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్‌తో పాటు డ్రైన్స్, ఫ్లోర్ పాయింట్స్ క్రమంగా శుభ్రం చేస్తూ క్లీన్ గ్రీన్ దిశగా పనిచేస్తున్నారని తెలిపారు. అలాగే గతంలో మరణించిన వర్కర్స్ మరియు రిటైర్ వర్కర్స్ వల్ల అదనపు వర్కర్లు అత్యవసరమని, వీలైనంత త్వరగా కొత్త రిక్రూట్మెంట్ చేపట్టాలని ఎంహెచ్ఓకు కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత వర్క్‌ఫోర్స్ అదనపు వర్క్ నిర్వర్తించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కూడా చెప్పారు.

జండా వీధి వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో చెట్లు, పొదలు పెరిగి మురికి పేరుకుపోవడంతో, కార్పొరేటర్ రామకృష్ణ స్వయంగా అక్కడికి చేరుకొని శానిటేషన్ సిబ్బంది ద్వారా శుభ్రపరిచే పనులు నిర్వహించారు. అనంతరం బ్లీచింగ్ చేయిం చారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ రెహమాన్, ఐటిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ మహంకాళి సురేంద్ర, బిఎల్‌సి పిల్లా ప్రసాద్, శ్రీను, సుభాని, మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఉమ్మెనహీ బేగం, జాకీర, సలీం, చంద్ర, తెలుగు మహిళ అధ్యక్షురాలు చైతన్య శానిటేషన్ మేస్త్రి విజయ్, శేఖర్, మోసెస్ మరియు శానిటేషన్ వర్కర్లు పాల్గొన్నారు.

# ఏపీ ఎన్ జి జి ఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



**ఏఎస్ పేట, (రాజధాని వార్తలు):** ఏపీ ఎన్ జి జి ఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు డివిజన్ పరిధిలోని ఏఎస్పేట మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రభుత్వ ఉద్యోగులను కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ మేరకు ఏఎస్ పేట మండల తహసీల్దార్ అనిల్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ప్రసన్న కుమారి ఏవో రేణుక ఇతర సిబ్బందికి ఏ పీ ఎన్ జి జి ఓ (ఏపీ ఎన్ జి జి ఓ) సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డివిజన్ ప్రెసిడెంట్ బి శైలజ, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్ వి సుబ్బయ్య ట్రెజరర్ సుప్రియ ఫార్మసీ ఆఫీసర్ బి హైమవతి తదితరులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

Publisher, Editor & Owned by : **Pamula Eswaraiah,** D.No: 27-4-1279, Old Little Flower School Street, Balaji Nagar, Nellore, A.P-524002.
Printed by : Rupa Graphics and Printers, G.K. Street, CRP, Nellore, A.P-524002.
**Office Adress :** Office No : 41, 3rd Floor, Sesha Sai Towers, RR Street, Nellore. Email : pamulaeswaraiah@gmail.com

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్స్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# విద్యతోనే సమాజంలో మహిళలకు గౌరవం



**గూడూరు ప్రతినిధి, (రాజధాని వార్తలు):** విద్యతోనే మహిళలకు సమాజంలో గౌరవం ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం గూడూరు రెండో పట్టణ పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు) నందు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని జ్యోతిరావు పూలే, సతీమణి సావిత్రిబాయి పూలే ల చిత్ర పటానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బండి శ్యాం సుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థినిలకు సమాజంలో గౌరవం కలగాలంటే మీకంటూ ఒక ప్రత్యేకత ఉండాలని, దానికి ఒకే మార్గం చదువు మాత్రమేనని అన్నారు. మహిళలకు సమాజంలో సముచిత స్థానం కల్పించేందుకు సతీమణి సావిత్రిబాయి పూలేను చదివించి సంస్కర ణలు చేపట్టిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. కాబట్టి మీరందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదు వుకొని ఉన్నత స్థాయికి సమాజంలో ఎదగాలన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ అంజనమ్మ ఉపాధ్యాయునిలు, విద్యార్థునిలు పాల్గొన్నారు.

# బాలికలు చట్టం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలి : సిడిపిఓ జ్యోతి కిరణ్



**దొరవారిసత్రము, (రాజధాని వార్తలు):** బాలికలు వారి జీవన మనుగడ కోసం ప్రభుత్వం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూళ్లూరుపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ జ్యోతి కిరణ్ సూచించారు. ప్రతి ఏటా నవంబర్ 20న ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం దొరవారి సత్రం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలలకు కల్పించిన హక్కుల్లో భాగంగా సంరక్షణ, విద్యా, ఆరోగ్యం, భద్రత హక్కుల గురించి వివరించారు. ఈ హక్కులను కాపాడడానికి భారతదేశంలో అనేక చట్టాలను పొందుపరిచారు. వీటిలో ప్రధానమైనవి నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్య హక్కు చట్టం (2009) బాల కార్మిక నిషేధ చట్టం (1986) జువైనల్ జస్టిస్ చట్టం (2000) గురించి ప్రతి బాలిక అవగాహన కలిగి ఉండాలని, ఆమె వాటిని గురించి వివరించడం జరిగింది. నేటి బాలలే రేపటి పౌరులు అన్న సామెతకు నిదర్శనం కావాలంటే బాల బాలికలు విద్య ప్రధాన ఆయుధమని, ఎవరు నిరక్షరాశులు కాకుండా, అక్షరాస్యులుగా అభివృద్ధి చెంది ఆర్థికంగా స్థిరపడాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు వ్యాసరచన పోటీ నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ కృష్ణయ్య చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పార్వతి, సూపర్వైజర్ అంకమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తుఫాన్ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండండి : తాసిల్దార్ సోమ్లా నాయక్



**సంగం, (రాజధాని వార్తలు):** నైరుతి బంగాళాఖాతం ఆనుకుని శ్రీలంక తీరంలో తీవ్రవాయుగుండం తుఫాన్గా మారిందని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ సోమ్లా నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ సంగం తహసీల్దార్ సోమ్లా నాయక్ ముఖ్య సూచనలు మీడియాతో పంచుకున్నారు. ద్విత్వా తుఫాన్ నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఆయన తెలియజేశారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు మరియు పెన్నా పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు.తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అన్నారు. అన్ని శాఖల అధికార యంత్రాంగాన్ని అలెర్ట్ చేశాం అని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో అధికారులకు, సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు అన్నారు.సోమశిల నుండి పెన్నాకు భారీగా వరదనీరు విడుదలయ్యే అవకాశం ఉంది కాబట్టి,ప్రజలు ఎవరూ పెన్నా నది వైపు వెళ్లొద్దు అని హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి అవసరం ఉన్నా, వెంటనే కంట్రోల్ రూమ్కు సమాచారం అందించాలి అని తెలిపారు. తుఫాన్ను ఎదుర్కొనేందుకు యంత్రాంగం అంతా సిద్ధంగా ఉంది అని ఈ సందర్భంగా తెలియజేశారు. మండలంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకూడదని అధికారులకు తెలియజేశారు. జిల్లాలో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

# ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేయూత నిస్తుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. శుక్రవారం నాయుడుపేట పట్టణంలో తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతాభివందనములు కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్థానిక కూటమి పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.తొలుత పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తమ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇస్తూ వారి కులదైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పేరును పెనుగొండ జిల్లాకు అనుసంధానం చేసి శ్రీ వాసవి పెనుగొండ జిల్లాగా మార్చడం జరిగిందన్నారు. అలాగే ఆర్యవైశ్యుల ఆరాధ్యుడు శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వం జీవో విడుదల చేసినట్లు తెలియజేశారు. 2024 ఎన్నికల్లో నాయుడు పేట ఆర్యవైశ్యులు తన గెలుపు కోసం కృషి చేశారని అన్నారు. వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్ మాట్లాడుతూ శ్రీ వాసవి పెనుగొండ జిల్లాగా పేరు మారుస్తూ జీవో విడుదల చేసిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ జడ్ శివ ప్రసాద్, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వలపాటి మస్తాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి, పసల గంగా ప్రసాద్, పోట్లపూడి రాజేష్, అశోక్ రెడ్డి, గోను బాబు, కందల కృష్ణారెడ్డి, పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్, పలుకూరు ముత్యాలయ్య కాపులూరు చక్రపాణి, బల్లి ముత్యాలయ్య, ఎస్ కృష్ణయ్య, నిత్య కృష్ణారెడ్డి, వినుకొండ ధనంజయ, అవధానం సుధీర్, చెందేటి సుజాత, సంపూర్ణమ్మ, హైమా, మొండెం బాబు, ఆబోతుల బాబు, నాయుడుపేట ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan